SANKALPA
A Multidisciplinary Journal of TGTWREIS

Open Access
Research Article

# తెలుగు సాహిత్యంలో వెదురు ప్రస్తావన - విశిష్టత

**Gandavarapu Vidyadhari***
*Lecturer, TGTWRDC (W), Mahabubnagar, Telangana, India*

## ఉపోద్ఘాతం

"మ్రోయింపకోయ్ మురళి - మ్రోయింపకోయ్ కృష్ణా!" అంటూ దేవులపల్లి కృష్ణశాస్త్రి గారు ఒక భావగీతాన్ని ఆలపించారు. శ్రీ కృష్ణుడికి ప్రీతికరమైన సంగీత వాయిద్యము పిల్లనగ్రోవి. దీనినే "మురళి", "వంశీ" అని కూడా అంటారు. బృందావనంలో శ్రీ కృష్ణుడు ఈ పిల్లనగ్రోవిని మృతి మధురంగా వాయిస్తూ ఉంటే గోవులు, గోపబాలురు, గోపికలు అందరూ తన్మయత్వంతో శ్రీ కృష్ణుని సన్నిధికి చేరుతుండేవారు. ఈ మురళి, "వెదురు" తో తయారు చేయబడింది. ఇదొక సంగీత వాయిద్యం. దీనిని ఆంగ్లంలో "Flute" అంటారు.

తెలుగు సాహిత్యంలోనూ, మరియు పురాణేతిహాసాలలో ఇంతటి విశిష్టమైన వెదురును గూర్చిన ప్రస్తావనను సోదాహరణంగా తెలుసుకుందాం.

ప్రాచీన కాలం నుండి వెదురు మానవజీవన స్రవంతిలో ఒక ప్రాధాన్యతను సంతరించుకుంది. పురాణ కాలంలో కూడా ఈ వెదురు ఉపయోగం ఉందని తెలుస్తుంది. వాల్మీకి విరచిత శ్రీమద్రామాయణం, పోతన రచించిన మహాభాగవతం మరియు సంస్కృతంలో వ్యాసుడు, తెలుగులో కవిత్రయం రచించిన మహాభారతం మొదలైన గ్రంథాలలో ఈ వెదురు ప్రస్తావన మరియు వాడకం గూర్చిచెప్పబడింది. ఈ విశేషాలను గూర్చి సోదాహరణంగా తెలుసుకుందాం.

## పురాణేతిహాసాలలో వెదురు ప్రస్తావన విశిష్టత

రామాయణం, భారత, భాగవత గ్రంథాలలో వెదురు ప్రస్తావన ఉంది. త్రేతాయుగం, ద్వాపరయుగంలో వెదురు వస్తువులు ఉపయోగం వాడకం గురించి వివరంగా ఈ గ్రంథాలలో చెప్పబడింది. ఆ విశేషాలను గూర్చి తెలుసుకుందాం.

**Citation**: Vidyadhari G. తెలుగు సాహిత్యంలో వెదురు ప్రస్తావన - విశిష్టత. SANKALPA. 2025;1(1):1009.

**© 2025 Vidyadhari G.** This is an open access article distributed under the terms of the Creative Commons Attribution License (CC BY 4.0), which permits unrestricted use, distribution, and reproduction in any medium, provided the original author(s) and source are credited.

**Published on:** October 17, 2025

***Corresponding author**: ambatividyadhari@gmail.com

### రామాయణంలో వెదురు ప్రస్తావన:

త్రేతాయుగంలో రామాయణంలో "వెదురు" అనేది ఒక అరణ్యప్రాంతం. దీనిని దండకారణ్యం అని కూడా వ్యవహరిస్తారు. సీతారామలక్ష్మణులు అరణ్యవాసం సమయంలో దండకారణ్యం నందు ప్రవేశించినప్పుడు, అక్కడ ఉన్న వృక్షాల గురించి తెలియజేసినప్పుడు వెదురును గూర్చి కూడా ప్రస్తావించడం జరిగింది. రామాయణంలో వెదురు అన్న పదానికి 'వెదురుకోవాలి', అని అర్థం వస్తుంది. అంటే ఏదైనా వెతకడం లేదా అన్వేషించడం అనే ఈ పదాన్ని వాడారు. రామాయణంలో రాముడు సీతను వెతుకుతున్నాడు అనే సందర్భంలో ఈ వెదురు అనే పదం ప్రయోగించబడింది.

అంతే కాకుండా రామాయణ కాలంలో రామలక్ష్మణులు వెదురుతో చేసిన బాణాలను అరణ్యవాస సమయంలో ఉపయోగించారని చెప్పబడి ఉంది. సీతారాముల కొరకు లక్ష్మణుడు వెదురుతో అద్భుతమైన పర్ణశాలను దండకారణ్యంలో నిర్మించాడని కూడా వాల్మీకి రామాయణంలో చెప్పబడి ఉంది. అలాగే దండకారణ్యంలో అనేకమైన వెదురు వృక్షాలు కూడా ఉండేవని రాయణంలో ప్రస్తావన ఉంది.

### మహాభారతంలో వెదురు ప్రస్తావన:

మహాభారతంలో వెదురు ముఖ్యమైన అంశం కాదు. వెదురు (విదురు) అనేది ఒక పాత్ర చిత్రణ. విదురుడు ఒక పాత్ర. ధృతరాష్ట్రుని సోదరుడు వెదురు, విదురు (విదురుడు). ధర్మానికి మరియు సత్యానికి ఈ పాత్ర ప్రతీక. ఇంతకుమించి వెదురు గురించిన ప్రస్తావన మహాభారతంలో లేదు.

మహాభారత యుద్ధంలో బాణాలకు బదులు "వెదురుకర్రలను" బాణాలుగా ఉపయోగించినట్లు తెలుస్తుంది. అలాగే భీముడు తన బలాన్ని నిరూపించడానికి వెదురు కర్రలను ఉపయోగించినట్లు తెలుస్తుంది. వెదురు పొదలను భూమి నుండి పీకినట్లు ప్రస్తావన ఉంది.

### భాగవతంలో వెదురు ప్రస్తావన:

మహాభాగవతంలో "వెదురు" అనేది శ్రీ కృష్ణుడు వేణువుగా ఉపయోగించినదిగా ప్రసిద్ధిచెందింది. శ్రీ కృష్ణుడు వెదురుని ఉపయోగించి వేణువును, పిల్లనగ్రోవిగా తయారు చేసుకున్నాడు. వెదురు అనేదానిని శ్రీ కృష్ణుడు దివ్య వేణువుగా ఎన్నుకోవడం ద్వారా త్యాగం, వినయం, సహనం మరియు భగవంతుని పవిత్ర నామాన్ని జపించేటప్పుడు, మనసును ప్రశాంతంగా ఉంచుకోవడం యొక్క ప్రాధాన్యతను, విశిష్టతను తెలియజేస్తుంది.

శ్రీ కృష్ణుడు తన వేణువును వెదురుతో తయారు చేసుకున్నాడు. ఇది శ్రీ కృష్ణునికి ఎంతో ప్రీతికరమైన వాయిద్యం. నందగోకులంలో గోవులను కాస్తూ గోపబాలులతో కూడి ఉన్న సమయంలో మరియు యమునానది వద్ద బృందావనంలో గోపికలతో కూడి ఈ వేణువును మృదుమధురంగా వాయిస్తూ ఉంటే ఆ వేణువు నుండి వచ్చే గాన మాధుర్యానికి గోప బాలురు, గోపికలు, గోవులు తన్మయత్వంతో ఉండేవారు.

భాగవతంలో వెదురు కేవలం ఒక వస్తువు కాదు. అది శ్రీ కృష్ణుడి యొక్క దివ్యత్వానికి ఒక గుర్తుగా ఉంది. శ్రీ కృష్ణ భగవానుని యొక్క పవిత్ర నామాన్ని జపించేటప్పుడు మనసును పవిత్రంగా, ప్రశాంతంగా ఉంచుకోవడం అనే లక్షణాల యొక్క ప్రాముఖ్యతను ఈ వెదురు పిల్లనగ్రోవి తెలియజేస్తుందంటే అతిశయోక్తికాదు.

ఈ విధంగా ప్రాచీన కాలంలో పురాణేతిహాసాలలో వెదురు ప్రాచుర్యాన్ని సంతరించుకుంది.

## తెలుగులో వెదురు భాషా విశేషాలు

తెలుగు భాషలో వెదురు అనే పదానికి వివిధ ప్రయోగాలు ఉన్నాయి. ఉదాహరణకు కొన్నింటిని పరిశీలిద్దాం.

1. వెదురు: The Bamboo
2. పోతు వెదురు: The male Bamboo
3. పెంటి వెదురు: The Female Bamboo
4. కాకి వెదురు: A kind of reeding
5. బొంగు వెదురు: One type of Bamboo species
6. వెదురు కంప జిట్ట: ఇది ఒక రకమైన చెట్టు
7. వెదురు పిచ్చుక: ఇది ఒక పక్షి
8. వెదురు ఉప్పు, ఎదురు పాలు: ఇవి వెదురు నుండి ఉత్పత్తి అయిన ఔషధ గుణాలు కలిగిన వస్తువులు.
9. వెదురు బియ్యం: ఇవి వెదురు నుండి ఉత్పత్తి అయిన గింజలు. ఆరోగ్యానికి ఈ వెదురు బియ్యం చాలా మంచిది. ఇది ఒక ఆహార పదార్థం.
10. వెదురు విల్లు: వెదురుతో చేయబడిన బాణం.

ఈ విధంగా వెదురు అనే పదం అనేక సందర్భాలలో మన భాషలో ప్రయోగించబడింది.

## బతుకమ్మ పండుగలో వెదురు ప్రాధాన్యత

అలాగే తెలంగాణలో ప్రాముఖ్యతను సంతరించుకున్న బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మను పెర్చడానికి వెదురుతో తయారు చేయబడిన ఒక సిబ్బిని ఉపయోగిస్తారు. ఈ బతుకమ్మ పండుగలో పూల బతుకమ్మను చేర్చడానికి ఉపయోగించే ప్రధానమైన వస్తువు వెదురుసిబ్బి. ఈ వెదురుసిబ్బిపై రంగు రంగుల పూలను, ప్రధానంగా తంగేడు పూలను ఉపయోగించి బతుకమ్మను పేరుస్తారు. బతుకమ్మను తయారు చేయడానికి ఉపయోగించే ఈ వెదురుసిబ్బి పూల బతుకమ్మకు ఆధారంగా ఉంటుంది. ఈ వెదురుసిబ్బి బతుకమ్మని బలంగా మరియు ఆకారంలో ఉంచడానికి సహాయపడుతుంది. బతుకమ్మను నీటిలో నిమజ్జనం చేసేటప్పుడు కూడా వెదురుసిబ్బి ఆధారంగా ఉపయోగపడుతుంది.

బతుకమ్మ పండుగలో వెదురు యొక్క ఉపయోగం కేవలం ఒక సాంకేతిక అవసరం మాత్రమే కాదు, ఇది ఒక సాంస్కృతిక ప్రాముఖ్యతను కూడా కలిగి ఉంది. పర్యావరణానికి కూడా ఈ వెదురు మేలు చేస్తుంది. ఈ వెదురుకు నీటి యందు తేలియాడే గుణం కూడా ఉంది. బతుకమ్మలను నిమజ్జనం చేసినప్పుడు ఆ బతుకమ్మలు చక్కగా నీటిపై తేలియాడుతూ ఉంటాయి. అందుకే బతుకమ్మలను పేర్చడానికి మన తెలంగాణ స్త్రీలు వెదురును ఒక ప్రధాన వస్తువుగా ఎంచుకున్నారు. ఇక్కడ బతుకమ్మను ఒక దేవతగా, లక్ష్మిగౌరీ దేవికి ప్రతీకగా భావిస్తారు.

ఈ సందర్భంగా బతుకమ్మలను పూలతో పేర్చి, స్త్రీలందరూ ఆ బతుకమ్మల చుట్టూ వలయాకరంలో తిరుగుతూ చప్పట్లు కొడుతూ ఈ విధంగా పాటలు పాడుతారు.

**"బతుకమ్మ బతుకమ్మ ఉయ్యాలో**
**బంగారు బతుకమ్మ ఉయ్యాలో**
**తంగేడు పువ్వులతో ఉయ్యాలో**
**నీ పూజ చేతుము ఉయ్యాలో"**

అంటూ అనేకమైన పాటలు పాడుతూ ఆనంద ఉత్సాహాలతో బతుకమ్మపండుగను జరుపుకుంటారు.

అలాగే ఈ వెదురు వస్తువుల గురించి మరియు వెదురు గొప్పతనాన్ని గురించి పొడుపుకథలు, సామెతలు, కవితలు, పాటలు, జానపద గేయాలు ఎన్నో మన తెలుగు సాహిత్యంలో చోటు చేసుకున్నాయి. ఉదాహరణకు కొన్నింటిని గూర్చి తెలుసుకుందాం.

## మేదరి వారిపై జానపద గేయాలు

వెదురుతో మేదరి వారు అనేకమైన వస్తువులు, గృహోపకరణాలు, సామాగ్రిని తయారు చేస్తూ ఉంటారు. వెదురు వస్తువులు తయారు చేయడం వీరు కులవృత్తిగా ఎంచుకున్నారు. వీరి జీవితము అందలి కష్టనష్టాలను గూర్చి, వారి జీవనశైలిని గూర్చి తెలియజేసే ఎన్నో జానపద గేయాలు ఉన్నాయి. ఉదాహరణకు ఒకటి చూద్దాం.

**"చేతులు కాలుతున్నా, మనసు వికసించే**
**మేదరి పనిలో బతుకు వెలిగే!"**

**"బండ మీద వెయ్యరా! గంపలు చెయ్యరా!**
**మన కష్టాలన్నీ తీర్చిపోరా!"**

ఈ పాటలు మేదరవారికి ఉన్న సమస్యలు, కష్టాలు గూర్చి తెలియజేస్తూ ఉన్నాయి. మీరు ఎన్ని కష్టాలు ఉన్నా వాటిని అధిగమిస్తూ మన కోసం చాటలు, గంపలు మొదలైనవి తయారు చేస్తూ జీవనం కొనసాగిస్తూ ఉంటారు. ఇదే విషయం ఈ జానపద గేయాలలో చక్కగా తెలియజేయబడి ఉంది. ఉ: ఆలిచిప్పలు -

ఆణిముత్యాలు (జానపద గేయాల సంకలన గ్రంథం. 1972. సంపాదకులు, రాళ్లపల్లి సుందరం, మరియు కీ. శే. డాక్టర్ తంగిరాల వెంకట సుబ్బారావు, బెంగుళూరు విశ్వవిద్యాలయం).

## వెదురును గురించి కవితలు

వెదురును గురించి దాని గొప్పతనాన్ని గురించి కవితలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు ఒకటి, రెండు పరిశీలిద్దాం.

**"వెదురు వనం"**

**"పచ్చని వెదురువనం**
**మెత్తని గాలి వీచే వనం**
**చిరునవ్వుల వెలుగులు**
**చిగురుటాకుల నవ్వులు"**

**"వెదురు గడ"**

**"నిటారుగా నిలబడి**
**గాలికి ఊగిసలాడే**
**కష్టాలను తట్టుకొని**
**సుఖాలను పంచే గడ"**

ఎన్ని కష్టాలు వచ్చినా ధైర్యంగా నిలబడి జీవించే వాడికి వెదురుగడ ప్రతీకగా నిలిచింది. పై మొదటి కవితలో మెత్తని గాలి వీచే వనం, చిరునవ్వుల వెలుగులు మరియు చిగురుటాకుల నవ్వులు అనేవి నూతన పదప్రయోగాలు.

## వెదురు గురించి సామెతలు

వెదురుతో మనిషికి ఉన్న సంబంధం వేల సంవత్సరాల నాటిది. ఈ వెదురు గురించి అనేక సామెతలు కూడా ఉన్నాయి. ఉదాహరణకు కొన్ని చూద్దాం.

1. ఎదురుగా ఉండు, నువ్వు ఎంత ఎత్తుకు ఎదిగితే అంత లోతుగా నమస్కరిస్తావు
2. వంగిన వెదురు కట్టుకుని ఒక చెట్టుకంటే బలమైనది
3. వెదురు కంకులు విరిగిపడ్డట్టు

ఇలా అనేకమైన సామెతలు వెదురుతో ముడిపడి ఉన్నాయి. ఇది ఒక వ్యక్తి యొక్క జీవితాన్ని గురించి ఆ వ్యక్తి బలము బలహీనతలు ఓటమిని గురించి సూచిస్తూ ఉండేలా ఈ సామెతలు ఉన్నాయి.

## వెదురు గురించి పొడుపు కథలు

వెదురు గురించి పొడుపు కథలు కూడా ఉన్నాయి. మన చుట్టూ ఉన్న ప్రకృతిలోని వస్తువులలో లక్షణాలను ఉపయోగించి ఉంటాయి. వెదురు గురించిన పొడుపుకథలు కూడా వెదురు యొక్క పొడవు, ఆకారం, పెరిగే ప్రదేశం ప్రదేశం యొక్క ఉపయోగాలు వంటి వాటి గురించి సూచిస్తాయి.

అలాంటి ఈ వెదురు గురించిన పొడుపు కథలు కొన్నింటిని పరిశీలిద్దాం.

1. పొడవాటి కాళ్లు, చిన్న తల, ఎత్తయిన కొమ్మలు, గాలిలో ఊగుతూ ఉంటుంది. ఏమిటది?
2. పచ్చని చీర, గాలికి ఊగే కొమ్మలు, నీటిలో పెరుగుతుంది. ఏమిటది?

ఇలా మన మెదడుకు మేతను పెట్టే పొడుపు కథలు ఉన్నాయి.

## ముగింపు

ఈ విధంగా వెదురు గూర్చి మన పురాణ, ఇతిహాసాలలో, వెదురు అనే పదం మన తెలుగు భాషలో ఏ సందర్భాలలో ఏ విధంగా ప్రయోగిస్తారు, మన తెలుగు జానపదగేయాలు, పొడుపు కథలు, సామెతలు, అలాగే తెలుగు కవితలు, పాటలలో ఏ విధంగా ప్రస్తావించబడి ఉన్నదో ఇంతవరకు సోదాహరణంగా తెలుసుకున్నాం. వెదురు పర్యావరణానికి ఎంతగానో దోహదపడుతుంది.

అందుకే వెదురు వస్తువులను ఉపయోగిద్దాము. ప్లాస్టిక్ వస్తువులను నిషేధిద్దాము. తద్వారా పర్యావరణాన్ని కాపాడుదాం. అందుకే

"వెదురు ముద్దు - ప్లాస్టిక్ వద్దు"

"వెదురు మొక్కలు నాటుదాం!
ప్రకృతిని కాపాడుదాం!"

"వెదురు వస్తువులు వాడుదాం!
పర్యావరణాన్ని కాపాడుదాం!
మేదరి జాతిని రక్షిద్దాం!
మన సంస్కృతిని కాపాడుదాం!"

## ఉపయుక్త గ్రంథ సూచిక

1. వాల్మీకి రామాయణం
2. పోతన భాగవతం
3. కవిత్రయ భారతం
4. జానపద గేయాలు
5. జానపద సామెతలు పొడుపు కథలు
6. వెదురు గురించిన తెలుగు కవితలు.
7. వెదురు గురించిన వికీపీడియా సమాచారం